సాక్షి హైదరాబాద్

ఆదివారం ׀ 26 ׀ మార్చి ׀ 2023



జేబీ విద్యాసంస్థల వార్షికోత్సవం

మొయినాబాద్‌రూరల్‌: జేబీ విద్యా సంస్థల 25వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. త్రిదండి చిన్నజీయర్‌ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న 'హ్యాండ్లూమ్‌ ఇండియా'



బంజారాహిల్స్‌: బంజారాహిల్స్‌ రోడ్‌ నెం.12లోని కళింగ కల్చరల్‌ ట్రస్ట్‌లో 'హ్యాండ్లూమ్‌ ఇండియా' ప్రదర్శన మహిళలను విశేషంగా ఆకట్టుకుంటోంది.

టీ, టిఫిన్‌ సెంటర్లపై 101 కేసులు


సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని వసతి గృహాలు, టీ, టిఫిన్‌ సెంటర్లపై పౌర సరఫరాల శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. శనివారం ఆకస్మిక దాడులు చేసి వాణిజ్య సిలిండర్లు బదులు గృహ సంబంధ సిలిండర్ల వినియోగంపై 101 కేసులు నమోదు చేశారు. సుమారు 245 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. 34 బీపీసీఎల్‌, 120 హెచ్‌పీసీఎల్‌, 91 ఐఓసీఎల్‌ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు హైదరాబాద్‌ చీఫ్‌ రేషనింగ్‌ అధికారిణి తెలిపారు.





అలలపై జల విన్యాసం

హుస్సేన్‌ సాగర్‌లో ఏర్పాటు చేసిన కలర్‌ఫుల్‌ ఫౌంటెన్‌లు అమితంగా ఆకట్టుకుంటున్నాయి. రంగు రంగుల విద్యుద్దీపాల వెలుగుల మధ్య ఎగిసిపడుతున్న నీటి తుంపర్లు తటాకం అందాలను ద్విగుణీకృతం చేస్తున్నాయి. శనివారం రాత్రి ఫౌంటెన్‌లు ఆవిష్కరించిన మనోహర దృశ్యాలను చూసి సందర్శకులు మంత్రముగ్ధులయ్యారు. -ఫొటోలు: గడిగె బాలస్వామి



న్యూస్‌రీల్‌

పంజగుట్ట జంక్షన్‌లో అంబేడ్కర్‌ విగ్రహ ఏర్పాటుకు గ్రీన్‌ సిగ్నల్‌



విగ్రహం ఏర్పాటు స్థలాన్ని పరిశీలిస్తున్న దానం

పంజగుట్ట: ఎట్టకేలకు పంజగుట్ట కూడలిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ బి.ఆర్‌.అంబేడ్కర్‌ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించింది. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ అంబేడ్కర్‌ విగ్రహం ఏర్పాటు చేయాలని దళిత, బీసీ సంఘాల నాయకులు పోరాటాలు చేస్తున్నారు. విగ్రహం తీసుకువచ్చి పెట్టగా అనుమతి లేదంటూ దానిని అధికారులు తరలించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఉద్యమాలకు దారితీసింది. ఖైరతాబాద్‌ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ చొరవతో అంబేడ్కర్‌ విగ్రహ ఏర్పాటుకు మంత్రి కేటీఆర్‌ లైన్‌ క్లియర్‌ చేశారు. శనివారం విగ్రహం ఏర్పాటు చేసే ప్రాంతాన్ని ఎమ్మెల్యే దానం నాగేందర్‌ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ .. అంబేడ్కర్‌ జయంతి ఏప్రిల్‌ 14న 125 అడుగుల విగ్రహం ఆవిష్కరణ అనంతరం మంత్రి కేటీఆర్‌ చేతులమీదుగా పంజగుట్ట కూడలిలో కూడా ఆవిష్కరిస్తామన్నారు.

100% మురుగు శుద్ధి నగరం

- జలమండలి ఎండీ దానకిశోర్‌



సాక్షి, సిటీబ్యూరో: వంద శాతం మురుగు శుద్ధి చేసే తొలి నగరంగా హైదరాబాద్‌ అవతరించనున్నట్లు జలమండలి దానకిశోర్‌ అన్నారు. ఇందుకోసం నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాల పనులు తుది దశకు చేరువలో ఉన్నట్లు తెలిపారు. శనివారం నగరంలోని దుర్గం చెరువు, ముల్లకత్వ చెరువు, రెయిన్‌ బో విస్టా, ఫతే నగర్‌, హైదరాబాద్‌ పబ్లిక్‌ స్కూల్‌ తదితర ప్రాంతాల్లో నిర్మిస్తున్న మురుగు నీటి శుద్ధి కేంద్రాలను (ఎస్టీపీ) ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దానకిశోర్‌ మాట్లాడుతూ.. దుర్గం చెరువు ఎస్టీపీ (7 ఎంఎల్డీల సామర్థ్యం) వంద శాతం పనులు పూర్తి చేసుకుందన్నారు. మిగతా ఎస్టీపీల నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నట్లు వెల్లడించారు. మరికొన్నింటికి ఎలక్ట్రో మాగ్నటిక్‌ పరికరాలు అమర్చడం, ఇతర సామగ్రి, యంత్రాలు, ఇన్‌ లెట్‌, అవుట్‌ లెట్‌ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే వాటిని అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎస్టీపీల చుట్టూ నివసించే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది, దుర్వాసన రాకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దీనికోసం విదేశీ సాంకేతికతను వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఎస్టీపీల నుంచి వెలువడే వ్యర్థాలను సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించే అవకాశం ఉన్నందున వీటిని ప్రాసెసింగ్‌ చేయడానికి ఎస్టీపీల్లోనే ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. వీటితో పాటు విశాలమైన ఎస్టీపీల ప్రాంగణాల్లో గార్డెనింగ్‌, వాకింగ్‌ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

లేడీస్‌ స్పెషల్‌

విద్యార్థినుల కోసం 500 ప్రత్యేక బస్సులు

- వచ్చే ఏడాది నుంచి నడిపేందుకు ప్రణాళికలు
- విద్యాసంస్థలకు 'స్కూల్‌ బస్సుల'పై ప్రతిపాదనలు
- ప్రైవేట్‌ కంటే తక్కువ చార్జీలు. పిల్లల భద్రతకు భరోసా

సాక్షి, సిటీబ్యూరో: ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో బస్సెక్కాలంటే భయం. కిక్కిరిసిన బస్సుల్లో పయనించేందుకు ఎంతో ఇబ్బంది. పైగా కాలేజీకి వెళ్లే సమయంలో సకాలంలో బస్సు లభించకపోతే ఎంతో కష్టం. మరోవైపు ఏమాత్రం భద్రత లేని సెవెన్‌ సీటర్‌ ఆటోలు, ఇతరత్రా ప్రైవేట్‌ వాహనాలు.. నగర శివార్లలోని విద్యాసంస్థలకు వెళ్లే అమ్మాయిలు ప్రతినిత్యం ఎదుర్కొనే ఇబ్బందులు ఇవి. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని కొంతకాలంగా నగర శివార్లలోని వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ ట్రిప్పుల సంఖ్యను పెంచింది. ఈ క్రమంలోనే అమ్మాయిలకు మరింత సురక్షితమైన ప్రయాణ సదుపాయాన్ని అందజేసేందుకు ఆర్టీసీ గ్రేటర్‌ హైదరాబాద్‌ జోన్‌ లేడీస్‌ స్పెషల్‌ బస్సులకు శ్రీకారం చుట్టింది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి సుమారు 500 బస్సులను వివిధ రూట్‌లలో నడిపేందుకుప్రణాళికలను రూపొందించింది. ఈ బస్సులను విద్యార్థినులతో పాటు ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే మహిళలు కూడా వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం గ్రేటర్‌లో సుమారు 25 లేడీస్‌ స్పెషల్స్‌ మహిళా ఉద్యోగులు, సాధారణ మహిళా ప్రయాణికుల కోసం నడుస్తుండగా విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా 500 స్పెషల్‌ బస్సులు అందుబాటులో ఉంటాయి.

ప్రయాణంలో కష్టాలు..

- నగరానికి నాలుగు వైపులా ఉన్న ఇంజినీరింగ్‌, వృత్తి విద్యా కళాశాలల్లో వేలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇబ్రహీంపట్నం, ఘట్కేసర్‌, బాచుపల్లి, కీసర, గండిమైసమ్మ, చేవెళ్ల, మేడ్చల్‌ తదితర ప్రాంతాల్లోని కాలేజీలకు రాకపోకలు సాగించేందుకు విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం సకాలంలో బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్‌ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. మరోవైపు బైక్‌లపై సుదీర్ఘ ప్రయాణం చేస్తూ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. కాలేజీకి వెళ్లేందుకు విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ క్రమంలో అమ్మాయిలపై ఈ ఒత్తిడి మరింత ఎక్కువగా ఉంటుంది. పైగా భద్రత కూడా ఒక ప్రధాన సమస్య. కాలేజీకి వెళ్లే సమయంలో, తిరుగు ప్రయాణంలో సెవెన్‌ సీటర్‌ ఆటోలు, ఇతర ప్రైవేట్‌ వాహనాల్లో నిర్భయంగా ప్రయాణం చేసేందుకు అవకాశం తక్కువ. ఈ పరిణామం అమ్మాయిల కెరీర్‌పైన ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు.
- అమ్మాయిలు ప్రశాంతంగా ఉదయం కాలేజీకి వెళ్లి.. అదేవిధంగా ఇంటికి తిరిగి చేరుకోవడం అనేది సవాల్‌గా మారిన పరిస్థితుల్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపితే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధ్యాపక వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. వివిధ మార్గాల్లో ఆర్టీసీ ఇప్పటికే అధ్యయనం చేసింది. ఇటీవల ఆ సంస్థ ఎండీ సజ్జనార్‌ సైతం విద్యార్థుల అవస్థలపై సమీక్ష నిర్వహించి పలు మార్గాల్లో ట్రిప్పుల సంఖ్యను పెంచిన సంగతి తెలిసిందే. అలాగే అమ్మాయిల కోసం ఉదయం, సాయంత్రం ఆయా కాలేజీలకు రెండు, మూడు ట్రిప్పులు అదనంగా ఏర్పాటు చేశారు. ఇదే క్రమంలో వచ్చే విద్యా సంవత్సరానికి మరిన్ని బస్సులు నడిపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు ఆర్టీసీ అధికారి ఒకరు తెలిపారు.



ఆర్టీసీ 'స్కూల్‌ బస్సులు'..

మరోవైపు స్కూల్‌ బస్సులను నడిపే అంశంపై కూడా ఆర్టీసీ దృష్టి సారించింది. ప్రస్తుతం విద్యాసంస్థల యాజమాన్యాలు ఏర్పాటు చేసే బస్సులు ఎంతో భారంగా ఉన్నాయి. ఏటా రూ.40 వేలకు పైగా తల్లిదండ్రులపై భారం పడుతోంది. విద్యా సంస్థలతో ఒప్పందం చేసుకొని ఆర్టీసీయే ఆ బస్సులను ఏర్పాటు చేస్తే ఈ భారం సగానికి తగ్గే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం సుమారు 10 వేల స్కూల్‌ బస్సులు ఉన్నాయి. వాటి స్థానంలో కొంత మేరకు ఆర్టీసీకి అవకాశం లభిస్తే నిర్వహణపరంగా యాజమాన్యంపై భారం తగ్గుతుంది. తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గుతుంది. అలాగే పిల్లలకు భద్రతతో కూడిన ప్రయాణం లభిస్తుంది.

విషాద వేదన

ఇద్దరు పిల్లలకు విషమిచ్చి దంపతుల ఆత్మహత్య

- కుమారుల అనారోగ్యమే కారణమంటున్న పోలీసులు
- తమ మరణానికి ఎవరూ బాధ్యులు కాదంటూ సూసైడ్‌ నోట్‌
- నలుగురి మృతితో కందిగూడలో విషాద ఛాయలు

కుషాయిగూడ: ఇద్దరు కుమారుల తోటిదే లోకంగా బతికిన ఆ దంపతులు.. అనారోగ్యంతో బాధపడుతున్న ఆ చిన్నారులను చూసి తట్టుకోలేక ఈ లోకాన్నే వదిలి వెళ్లిపోయారు. పిల్లలనూ తమ వెంటే తీసుకెళ్లారు. గుండెల్ని మెలిపెట్టిన ఈ హృదయ విదారక ఘటన శనివారం కుషాయిగూడ పోలీస్‌ స్టేషన్‌ పరిధిలోని కందిగూడలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం వివరాలు.. నిజామాబాద్‌కు చెందిన గాదె సతీష్‌ (39) సాఫ్ట్‌వేర్‌ ఉద్యోగి. ఆయనకు భార్య వేద (35), ఇద్దరు కుమారులు నిషికేత్‌ (9), నిహాల్‌ (5) ఉన్నారు. ఉద్యోగ రీత్యా సతీష్‌ కుటుంబంతో కలిసి 2021లో నగరానికి వచ్చారు. కుషాయిగూడ పరిధిలోని కందిగూడలో ఉన్న క్రాంతి పార్క్‌ రాయల్‌ అపార్టుమెంట్‌లో భార్యా పిల్లలతో నివసిస్తున్నారు. కాగా.. పెద్ద కుమారుడు నిషికేత్‌ బ్రెయిన్‌ సంబంధిత వ్యాధి బారిన పడ్డాడు. చిన్న కొడుకు నిహాల్‌ బాల్యం నుంచే మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడు.

భార్యా పిల్లలకు తాగించి.. ఆపై తానూ తాగి..

అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు చిన్నారులకు చాలాచోట్ల వైద్యం చేయించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. పిల్లలను చూస్తూ తల్లిదండ్రులు రోజురోజుకూ మానసికంగా కుంగిపోయారు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. శుక్రవారం రాత్రి నిద్రపోయే సమయంలో పొటాషియం సైనెడ్‌ను చాయ్‌లో కలిపి ముందుగా భార్య వేదకు, ఇద్దరు పిల్లలకూ ఇచ్చి వారు చనిపోయారని నిర్ధారించుకున్న తర్వాత సతీష్‌ కూడా తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు.

అపార్ట్‌మెంట్‌ బయట కనిపించకపోవడంతో..

శనివారం మధ్యాహ్నం వరకు సతీష్‌ కుటుంబ సభ్యులు అపార్టుమెంట్‌ బయట కనిపించకపోవడంతో అనుమానం వచ్చి సెక్యూరిటీ సిబ్బంది ఫోన్‌ చేశారు. ఫోన్‌ లిఫ్ట్‌ చేయకపోవడంతో పైకి వెళ్లి కిటికీలోంచి చూడగా ఇంట్లో విగతజీవులుగా పడి ఉన్నారు. విషయం తెలిసిన మల్కాజిగిరి డీసీపీ జానకి పోలీసు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్‌ టీంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరు కుమారుల అనారోగ్యాన్ని తట్టుకోలేకనే దంపతులు సతీష్‌, వేద ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని భావిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. 'మా చావుకు ఎవరు కారణం కాదు' అనే సూసైడ్‌ నోట్‌ ఘటనా స్థలంలో లభ్యమైనట్లు వారు తెలిపారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తులో మరిన్ని విషయాలు తెలిసే అవకాశం ఉందన్నారు. ఉప్పల్‌ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఘటనా స్థలానికి వెళ్లారు. పోలీసులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.



ఇద్దరు పిల్లలతో సతీష్‌, వేద (ఫైల్‌)



మంచంపై విగతజీవులుగా వేద.. నిషికేత్‌, నిహాల్‌



మృతిచెందిన సతీష్‌

ప్రాణం తీసిన మస్కిటో కాయిల్‌!

- కారులో చెలరేగిన మంటలు
- సెక్యూరిటీ గార్డు సజీవ దహనం

అబిడ్స్‌: కారులో పడుకుని దోమల నివారణకు పెట్టుకున్న మస్కిటో కాయిల్‌ ఒకరి ప్రాణాలమీదికి తెచ్చింది. కారులో మంటలు చెలరేగడంతో ఓ సెక్యూరిటీ గార్డు సజీవ దహనమైన ఘటన అబిడ్స్‌ బొగ్గులకుంటలోని ఓ కార్ల గ్యారేజీలో చోటుచేసుకుంది. అబిడ్స్‌ ఇన్‌స్పెక్టర్‌ ప్రసాదరావు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. బొగ్గులకుంటలోని కామినేని ఆస్పత్రి పక్కన వినాయక ఆటో గ్యారేజీ కొన్నాళ్లుగా కొనసాగుతోంది. ప్రదీప్‌ అనే వ్యక్తికి చెందిన ఈ గ్యారేజీని వినయ్‌కుమార్‌, రాజు అనే వ్యక్తులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి గ్యారేజీలో దాదాపు 40 కార్లు పార్కు చేసి ఉన్నాయి. తెల్లవారుజామున గ్యారేజీలో పార్కు చేసి ఉన్న (జీజే16కే 5571) బెంజ్‌ కారు నుంచి మంటలు చెలరేగాయి. ఆ కారుకు ఆనుకుని ఉన్న కార్లకు సైతం మంటలు వ్యాపించాయి. దట్టమైన పొగలతో కూడిన మంటలను చూసి పక్కనే ఉన్న కామినేని ఆస్పత్రి సిబ్బంది వెంటనే అబిడ్స్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్‌ ప్రసాదరావు, ఇతర సిబ్బంది ఫైరింజన్లను రప్పించి మంటలను ఆర్పించారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు కార్లను పరిశీలించగా (జీజే16కే 5571) బెంజ్‌ కారులో ఒకరి మృతదేహం లభ్యమైంది. అంతలోనే గ్యారేజీ నిర్వాహకులు రాజు, వినయ్‌కుమార్‌, ఇతర సిబ్బంది ఘటనా స్థలానికి వచ్చారు. సెక్యూరిటీ గార్డు సంతోష్‌ అక్కడ విధుల్లో ఉన్నాడని తెలిపారు. రోజు మాదిరిగానే సంతోష్‌ కారులో నిద్రపోయి ఏసీ వేసుకోవడంతో పాటు మస్కిటో కాయిల్‌ పెట్టుకోవడంతో అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనలో మూడు కార్లు పూర్తిగా దగ్ధం కావడంతో పాటు మరో నాలుగు కార్లు స్వల్పంగా కాలిపోయాయి. నాంపల్లి తహసీల్దార్‌ ప్రసాద్‌ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అబిడ్స్‌ డివిజన్‌ ఏసీపీ పూర్ణచందర్‌ ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్‌ ప్రసాద్‌ రావుదర్యాప్తు చేస్తున్నారు.



మంటల్లో దగ్ధమైన కారు ఇదే..



సంతోష్‌ (ఫైల్‌)

తనఖా ప్లాట్‌ల రిజిస్ట్రేషన్‌లపై క్రిమినల్‌ కేసు

సంబంధిత శాఖ ఐజీకి హెచ్‌ఎండీఏ లేఖ

- ఫేబుల్‌ కౌంటీలో మార్టిగేషన్‌ ప్లాట్‌ల పార్టీషన్‌ డీడ్‌ నేరమే
- చట్టపరమైన చర్యలు చేపడతాం
- 'సాక్షి' కథనంతో కదిలిన హెచ్‌ఎండీఏ యంత్రాంగం



తనఖా ప్లాట్లను కొట్టేశారు!

సాక్షి ఎఫెక్ట్‌..

శనివారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనం

సాక్షి, సిటీబ్యూరో: మేడ్చల్‌లోని ఫేబుల్‌ కౌంటీలో తనఖా పెట్టిన ప్లాట్‌ల అక్రమ రిజిస్ట్రేషన్‌లపై హెచ్‌ఎండీఏ చట్టపరమైన చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు బాధ్యులపై క్రిమినల్‌ కేసులు నమోదు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేపట్టారు. మరోవైపు చట్టవిరుద్ధంగా జరిగిన ఈ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హెచ్‌ఎండీఏ కమిషనర్‌ అర్వింద్‌ కుమార్‌ రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి లేఖ రాశారు. ఈ తనఖా ప్లాట్‌ల అక్రమ రిజిస్ట్రేషన్లపై 'తనఖా ప్లాట్‌లను కొట్టేశారు' శీర్షికన శనివారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనంతో హెచ్‌ఎండీఏ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. ఒకవైపు అక్రమ రిజిస్ట్రేషన్‌ల నిగ్గు తేల్చాలని రిజిస్ట్రేషన్‌ల శాఖను కోరుతూనే మరోవైపు బాధ్యులపై క్రిమినల్‌ కేసులు నమోదు చేయాలని కమిషనర్‌ అర్వింద్‌కుమార్‌ హెచ్‌ఎండీఏ అధికారులను ఆదేశించారు. మేడ్చల్‌లోని సర్వే నెంబర్‌ 824 నుంచి 833 వరకు ఉన్న సుమారు 63.10 ఎకరాలలో ఫేబుల్‌ కౌంటీ పేరుతో ఓ రియల్టర్‌ భారీ వెంచర్‌ను ఏర్పాటు చేశారు. దీనికి 2006లో తొలుత ఎల్‌పీ ఇచ్చారు. ఫైనల్‌ లే అవుట్‌ ఇచ్చేందుకు హెచ్‌ఎండీఏ షరతులు విధించింది.సర్వే నెంబర్‌ 833లో ఉన్న 2.37 ఎకరాల వివాదాస్పద భూమిపై కోర్టు కేసులు తేలే వరకు ప్లాట్‌ నెంబర్‌ 88 నుంచి 159 మార్టిగేజ్‌ చేయాలని సూచించింది. నాలా సర్టిఫికెట్‌ను అందజేయాలని తెలిపింది. ఈ షరతులతో 2.37 ఎకరాల వివాదాస్పద భూమిని తొలగించి (డిలీట్‌) మిగతా భూమికి ఫైనల్‌ లేఅవుట్‌ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసింది. ఇందుకనుగుణంగానే ప్లాట్‌ నెంబర్‌ 88 నుంచి 159 వరకు, 495 నుంచి 523 వరకు హెచ్‌ఎండీఏ తనఖాలో ఉన్నాయి. ఈ వెంచర్‌లో ఇప్పటి వరకు నాలా కన్వర్షన్‌ సర్టిఫికెట్‌ను సమర్పించకపోవడం గమనార్హం. నిబంధనలు ఉల్లంఘించి తనఖా ప్లాట్‌లలో కొన్నింటిని రియల్టర్‌ తన కుటుంబ సభ్యుల పేరిట పార్టీషన్‌ డీడ్‌ చేయడం గమనార్హం.

ఫేక్‌ సర్టిఫికెట్లపై ఫిర్యాదు

- 22 వేలకుపైగా జనన, మరణాల నకిలీ పత్రాలు
- కేసు దర్యాప్తు చేస్తున్న సీసీఎస్‌ పోలీసులు

హిమాయత్‌నగర్‌: ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 22 వేలకుపైగా జనన, మరణాల నకిలీ ధ్రువీకరణ పత్రాలు మీ సేవ, ఈ సేవ కేంద్రాల ద్వారా జారీ అయినట్లు జీహెచ్‌ఎంసీ అధికారులు గుర్తించారు. ఫేక్‌ సర్టిఫికెట్ల వివరాలను సేకరించిన జీహెచ్‌ఎంసీ అధికారులు.. సంబంధిత వ్యక్తులపై క్రిమినల్‌ చర్యలు తీసుకోవాలని హైదరాబాద్‌ సీసీఎస్‌ పోలీసులకు ఫిర్యాదు చేశారు. జీహెచ్‌ఎంసీలోని బర్త్‌/డెత్‌ రిజిస్టర్‌ ప్రిన్సిపల్‌, చీఫ్‌ మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ పద్మజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీసీఎస్‌ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఒక్క హైదరాబాద్‌ నగరంలోనే 9 వేల పైచిలుకు బర్త్‌ సర్టిఫికెట్లు, 500కు పైగా డెత్‌ నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు జీహెచ్‌ఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ గుర్తించింది. డెత్‌/బర్త్‌ సర్టిఫికెట్లకు సంబంధించిన డాక్యుమెంట్లకు బదులుగా తెల్ల కాగితాలను అప్‌లోడ్‌ చేసి ఇన్‌స్టాంట్‌ అప్రూవల్‌ సిస్టం కింద డబ్బు తీసుకుని సర్టిఫికెట్లు ఇస్తున్నారు. రాష్ట్రంలోని ఓ మీ సేవ కేంద్రం వంద ఫేక్‌ డెత్‌/బర్త్‌ సర్టిఫికేట్‌లను జారీ చేసినట్లు గుర్తించారు. ఆ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలంటూ సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బర్త్‌ సర్టిఫికెట్‌కు రూ.2వేలు, డెత్‌ సర్టిఫికెట్‌కు రూ.3 వేలు చొప్పున వసూలు చేస్తున్నట్లు జీహెచ్‌ఎంసీ గుర్తించింది. ఇందుకు సంబంధించిన ఆధారాలు, ఏ సెంటర్‌ నుంచి ఎన్ని నకిలీ పత్రాలు జారీ చేశారు? ఎవరి ప్రమేయం ఉంది? అనే విషయాలపై సీసీఎస్‌ పోలీసులకు జీహెచ్‌ఎంసీ ఫిర్యాదు చేసింది.

అగ్నిప్రమాదాలపై ఈవీడీఎం 'ఫైర్'

నిబంధనలు పాటించని 23 సంస్థలకు నోటీసులు

సాక్షి, సిటీబ్యూరో: నగరంలో తరచూ జరుగుతున్న అగ్నిప్రమాదాలకు భవన యజమానుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనలే కారణం కావడంతో జీహెచ్ఎంసీ ఈవీడీఎం విభాగం కఠిన చర్యలకు సిద్ధమైంది. కొన్ని దుకాణాలు, ఆస్పత్రులు, వాణిజ్య సంస్థలు, గోడౌన్లు తదితరమైనవి తనిఖీలు చేసిన విభాగం అధికారులు వాటిల్లో అగ్నిప్రమాదాలకు అవకాశం కల్పించే స్క్రాప్, సామాగ్రి, సిలిండర్లు తదితరమైనవి ఉండటాన్ని గుర్తించారు. వీటి వల్ల భారీ అగ్నిప్రమాదాలు జరిగేందుకు అవకాశముందని గుర్తించారు. అంతేకాదు. ఫైర్‌సేఫ్టీకి సంబంధించి కనీస ఏర్పాట్లు కూడా లేకపోవడాన్ని పరిగణనలోకి తీసుకొని 23 సంస్థలకు నోటీసులు జారీ చేశారు. భారీ అగ్నిప్రమాదాలకు అవకాశమున్న సామాగ్రిని వెంటనే తరలించాలని, లేదా భవనాల్ని ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. ఫైర్‌సేఫ్టీ ఉపకరణాలు, స్మోక్ డిటెక్టర్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు జరిగినప్పుడు అగ్ని వ్యాపించకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.



మద్యానికి బానిసై వేధిస్తున్నాడని..

తల్లితో కలిసి తండ్రిని హత్య చేసిన కుమారుడు


సుదర్శన్ (ఫైల్)

ఉప్పల్: మద్యానికి బానిసైన తండ్రి నిత్యం వేధించడాన్ని భరించలేక తల్లితో కలిసి కుమారుడు తండ్రిని కొట్టి చంపిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంకటరెడ్డినగర్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఉప్పల్ సీఐ గోవింద్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట యాడ్‌గార్ పల్లి ప్రాంతానికి చెందన బూడిద సుదర్శన్ (58) భార్య గోపమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమార్తెకు వివాహం అయింది. కాగా గత కొంత కాలంగా సుదర్శన్ పనిచేయకుండా మద్యం సేవిస్తూ నిత్యం కుటుంబ సభ్యులతో గొడవకు దిగుతున్నాడు. ఈ క్రమంలో 24వ తేదీన కూడా సుదర్శన్ మద్యం సేవించి రోడ్డుపై కిందపడిపోగా రెండవ కుమారుడు శివకుమార్ (23) తండ్రిని ఇంటికి తీసుకు వచ్చాడు. ఈ విషయంలో ఇంట్లో గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన గోపమ్మ, శివకుమార్‌లు మంచి నీటి పైపుతో సుదర్శన్‌ను చితక బాదారు. దెబ్బలకు తట్టుకోలేక సుదర్శన్ స్పృహ తప్పిపడి పోయాడు. వెంటనే అతన్ని స్థానికంగా ఉన్న ప్రైవేట్ అసుపత్రికి తరలించగా డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు సుదర్శన్ సోదరుడు పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు.


మాదాపూర్‌లోని సైబరాబాద్ కమిషనరేట్‌లో జరిగిన స్పోర్ట్స్ మీట్‌లో టెన్నిస్ సింగిల్స్ పోటీల్లో విజేతగా నిలిచిన మాదాపూర్ అడిషినల్ డీసీపీ నంద్యాల నర్సింహారెడ్డిని అభినందిస్తున్న సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర – మాదాపూర్

ఓయూలో కొనసాగిన ఉద్రిక్తత


ఓయూలో ఏబీవీపీ విద్యార్థుల ర్యాలీ

ఉస్మానియా యూనివర్సిటీ: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఓయూలో రెండో రోజు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శనివారం వర్సిటీలలో వివిధ విద్యార్థి సంఘాలు, జేఏసీల ఆధ్వర్యంలో వేర్వేరుగా ర్యాలీలు, నిరసనలు చేపట్టారు. ఓయూ జేఏసీ నేతలు పుల్లారావుయాదవ్, రాస వెంకట ముదిరాజ్, రుద్రవరం లింగస్వామి, దరువు ఎల్లన్న, నెహ్రూనాయక్, మేడి రమణ, పూసల రమేష్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ బీజేపీ ధర్నాలో పాల్గొనేందుకు బైక్ ర్యాలీగా వెళ్లారు. టీఎస్ జేఏసీ అధ్యక్షులు భట్టు శ్రీహరినాయక్, అధ్యక్షులు తుము నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రి పీఏ తిరుపతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆర్ట్స్ కాలేజీ నుంచి ర్యాలీ చేపట్టగా పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేశారు. ఏబీవీపీ రాష్ట్రనాయకులు జీవన్ ఆధ్వర్యంలో ఓయూ నుంచి టీఎస్‌పీఎస్సీ కార్యాలయం ముట్టడికి ర్యాలీగా వెళ్తున్న నిరుద్యోగులను, విద్యార్థులను ఎన్‌సీసీ గేటు వద్ద అడ్డుకున్నారు. ఆగ్రహించిన విద్యార్థులు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు.

'స్వప్నలోక్'ను మరోసారి పరిశీలించిన నిపుణుల బృందం

రాంగోపాల్‌పేట్: ఇటీవల అగ్ని ప్రమాదం జరిగిన స్వప్నలోక్ కాంప్లెక్స్‌ను జేఎన్‌టీయూ బృందం శనివారం మరోసారి పరిశీలించింది. ప్రొఫెసర్ శ్రీలక్ష్మి తమ సిబ్బందితో కలిసి స్వప్నలోక్ భవనం స్ట్రక్చరల్ స్టెబిలిటీ ఎలా ఉంది? మళ్లీ షాపులు తెరిస్తే ప్రమాదం ఏమైనా ఉంటుందా? అనేది అధికారులు పరిశీలిస్తునారు. అధికారులు మిషనరీ ద్వారా బీములు, స్లాబులు, కాలమ్స్‌ల శాంపిల్స్ సేకరించారు. ఈ నెల 27వ తేదీన మరోసారి వచ్చి మరికొన్ని శాంపిల్స్ సేకరించి నివేదిక అందించనున్నారు. అప్పటి వరకు షాపులు తెరుచుకునేందుకు అనుమతి లేదు. ఆమెతో పాటు జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, జోనల్ సీపీలు ప్రదీప్, సాయి పల్లవిలు ఉన్నారు. కాగా అధికారుల బృందం భవనాన్ని పరిశీలించిన అనంతరం స్థానిక వ్యాపారులు తాము పడుతున్న ఇబ్బందుల గురించి అధికారులకు ఏకరువు పెట్టారు. రోజుల తరబడి మూసివుంటే అద్దెలు చెల్లించేందుకు ఇబ్బందులు వస్తున్నాయని, సిబ్బందికి కూడా జీతాలు చెల్లించాల్సి వస్తుందని వాపోయారు. జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మరోమారు జేఎన్‌టీయూ బృందం పరిశీలించాల్సి ఉందని అది కాగానే నివేదిక అందిస్తారని చెప్పారు. నివేదికను బట్టి నిర్ణయం తీసుకుంటామన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ లాస్ట్‌చాన్స్ మే, జులై పరీక్షలలో 10th, ఇంటర్, Any డిగ్రీ, P.G, డిప్లొమా 100% పాస్ గ్యారంటీతో పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలు పొందండి. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 6305979755 [H-781401]

FREE TRAINING

■ పేద అమ్మాయిలకు,మహిళలకు పర్మినెంట్ ఉపాధి@కూకట్‌పల్లి "ప్రొఫెషనల్ సెల్ఫ్‌ఎంప్లాయ్‌మెంట్ కోర్సుల్లో" 120 డేస్ ఫుల్ టైమ్ ఫ్రీ ప్రాక్టికల్ టైప్ ట్రైనింగ్ తర్వాత నెలకు రూ. 10K-45K. డిగ్రీ+స్మార్ట్ ఫోన్ మస్ట్: ఫ్రీ వసతి+బస్ పాస్: 9182242932. [HA-2445]

TRAINING

■ Spike Test Technologies Performance Testing & Engineering Training Course Load Runner, Jmeter, Monitoring Tool Advanced Concepts with Placement Assistance any Graduate@ Balkampet Road, S.R. Nagar, Call : 8919250922, 6281221683 [H-793637]

Real Estate

■ శంకర్‌పల్లి, చేవెళ్ల, పరిగి, షాద్‌నగర్, శంషాబాద్, తాండూర్, మహబూబ్‌నగర్, భూములు ఓపెన్ ప్లాట్స్, విల్లాస్, ఫామ్ హౌస్, అపార్ట్‌మెంట్స్ అమ్మబడును & కొనబడును. ఫైనాన్స్ సౌకర్యం కలదు. ఫోన్: 8555008708, 9440571029 [H-793293]

■ గుంటూరుసిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పతరువు, సాసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779955 [G-6425]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లుకట్టి ఇవ్వబడును, అతితక్కువ Sft. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్‌ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్ : 9676804219. [H-792846]

■ Construct ur Dream House with Good Quality Material at Reasonable Price as per Vastu in and around Hyd. Call for Best Price : 9666009005 [H-793402]

COMMERCIAL

■ Mehdipatnam Commercial Plot 1050Sq.y. 2 Side Rd. 85' Face, 80'M. Road Prime Location Suitable for Branded Showrooms. Ph : 8309646354 [H-793464]

FLAT FOR SALE

■ Warasiguda, Medibavi 1BHK Flat, 530 Sft@20L, 15years Old, 3rd Floor Nr Ramalayam Temple Ph: 6301104847 [HA-92735]

■ Single Bedroom Flat 25 Lakhs to 55 lakhs, Banjarahills, Kompally. Ph : 9440059303, 9391366899 E: cosmiconereality@gmail.com [HA-10393]

■ 2BHK 1100 Sft. Ameerpet, Srinagar Colony, Located Heart of the City. commericial / Residential In 2nd Floor, West Facing. Ph : 9110768254 [H-793734]

■ Gajularamaram, Mettukaniguda, Surya Classic. New 2BHK Deluxe Flats for Sale. RERA Approved. Ph : 9676954179, 9491616596 [H-793297]

GAJWEL - JAGADEVPUR
Land for sale 2 Acres
46 Lakhs/Acre Near
Now Proposed RRR
Vattipally (Village)
Jagadevpur (Mandal)
Call: 9505056295

■ 2BHK, 1500 Sft with Common areas. 1st Floor 70L, 2nd Floor 65L at Kamala Nagar East, Boduppal, Hyd. Ph: 8920863653, 9705710256. [HA-92723]

■ Nagole, Bandlaguda, Anandh Nagar, ready to occupy 3 BHK East & West facing flats (1650 sqft)with all facilities.9059490490 / 9908090718. [HA-10759]

■ Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2&3 BHK, 1000Sft-1550Sft, GYM, Function Hall, Play Area, Ready to Occupy. 8790738313, 8008813256. [H-797605]

■ SHANKARPALLY 26.5 Lks- 2BHK Flat 1000Sft, East Face, 1st Floor, Ready to Move, HMDA, LIFT, Carparking. Ph:9246538477. [HA-29065]

■ New Indpt type Super Deluxe 2BHK Flats for Sale @ Moulali Opp SP Nagar Bus Stop. Ph : 7396900415, 8885589100 [HA-9959]

■ Mallapur, Near Nacharam, Habsiguda, 3BHK Premium Flats for Resale, Gated Community, Club House Ready to Occupy Brand New Call: 7702226063 [H-797559]

■ HYDERABAD, KUKATPALLY Behind Metro Shopping Mall, Main Road. Maitri Nagar, GHMC Approved. 3BHK Flats. Ready to occupy. Limited Flats with all amenities Ph : 9347566287 [HA-1069]

HOUSE FOR SALE

■ SRS కన్‌స్ట్రక్షన్స్: ఇల్లు 100% వాస్తు ప్రకారం నాణ్యమైన మెటీరియల్‌తో మీకు నచ్చిన పద్ధతిలో తక్కువ ధరకే నిర్మించి ఇవ్వబడును. ప్లానింగ్, పర్మిషన్, బోర్‌వెల్, లోన్ సౌకర్యం. ఫోన్: 9246171832 [H-792988]

■ మహేశ్వరంలో 267 చ॥గజాల HMDA అప్రూవ్డ్ కల్గిన ప్లాటు 100 ఫీట్ల డబుల్ రోడ్డుకు ప్రక్కన అన్ని డెవలప్‌మెంట్స్ కంప్లీట్ చేయబడినవి. గజం:8500/- ఫోన్: 9966521191 [H-797506]

■ 80 Acars Form Land at Kothur Near JP darga banglore H/w Resort Concept Club house S/Pool cotteges with Planitaiton Low budget high apritation, 7999/- Per sqyds 8885568885 [H-796762]

■ KPHB 9th P. MIG 11-194 yds, HIG: 266 yds. & Addagudda 650 yds & Gapalnagar 300 yds, 15thp LIG, MIG, HIG Plots. Ph : 9347005548 [H-787398]

■ Alwal Duplex Villa, 3BHK, 140yds, 1900 Sq.Ft. North Face 100% Vaastu, Manjeera & Bore Water 126 Lacs. Ph :9100910097 [H-787399]

■ Bonguloor 2km From TCS, Adibatla 200 Sq.Yards E/F, G+1, 3300 Sft. DLX House for Sale. Cont: 8106821252, 8367252197 [H-792991]

■ Patancheru Nr RTA Office Triplex Villas for Sale 167 Sq.Yds in 2469sft. with Luxury Gated Community. Price 1.03Cr. Ph: 8790697344. [HA-29057]

■ 133sqyds,900 sft semifinished House, North Face, plot no19, Very near to main road, opp. Ex MLA house first left Torrur, Abdullapurmet RS 4500000 negotiable. Contact 9246293228. [H-796745]

2 & 3 BHK LUXURY
FLATS FOR SALE
@ BANDLAGUDA JAGIR
* NEAR APPA (TSPA) JUNCTION
* 10 min. Drive to Narsingi & Kokapet
* GATED COMMUNITY
* 1193 SFT - 2028 SFT
* 50+ AMENITIES
9697989999

■ 2BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy, Ph:8885060741/9700974808. [HA-10608]

LAND FOR SALE

■ రంగారెడ్డి జిల్లా మాడ్గుల మం॥ కొలుకులపల్లి గ్రా॥ సాగర్ హైవే, విలేజ్ రోడ్ ఫేసింగ్‌తో 1-30 గుంటల భూమి అమ్మబడును సంప్ర. 9177097753. [H-792990]

■ మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, అమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుక్కుగూడలో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును. & కొనబడును. ఫోన్: 9177887748 [H-793590]

■ For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26365]

■ 1/2 Acre Farm Land Plots for Sale in 20 Acres @ Pharmacity Kandukur, Srisailam Highway. Ph : 9849692493 [HA-92673]

PLOT FOR SALE

■ 605గ. 50 శ్రీగంధం మొక్కలు 12 సం॥ల మెయింటెనెన్స్ తో 3.5L, నారాయణఖేడ్ ముంబాయి హైవే, NIIMZ దగ్గర్లో, గజం: 4,999, DTCP ఫోన్ : 9849768476 [H-796763]

■ సాగర్ హైవే Nr. ఫార్మాసిటీ & అమెజాన్ డాటా సెంటర్, యాచారం. 100Ft. రోడ్ ఫేసింగ్ తో, HMDA, DTCP & ఫాంల్యాండ్ లేఔట్ లో ఓపెన్ ప్లాట్లు కలవు రెడీ టు కన్‌స్ట్రక్షన్. ఫోన్: 7013272282 [H-793732]

■ నాగోల్ నుండి 17km, 32 ఎ॥ల HMDA & RERA విల్లా అప్రూవ్డ్ ప్లాట్లు with bank Loans ORR Exit No.10, గౌరెల్లి. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర॥ 9390902508 [H-793539]

■ షాద్‌నగర్@ రాజాపూర్ దగ్గర, 0% ఇంటరెస్ట్‌తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్స్‌తో 147 గజాల MUDA=(HMDA) లేఔట్లో ఓపెన్ Plots కలవు. ఫ్రీ విజిట్. Ph: 9949695027 [HA-1122]

■ కేవలం గజం 7499/- & 13,999/- రాబోయే మైక్రోసాఫ్ట్ కంపెనీకి దగ్గరలో DTCP Layout @ షాద్‌నగర్, స్పాట్ రిజిస్ట్రేషన్, RRR లోపల (బ్యాంక్ లోన్ సదుపాయం) సంప్ర.: 7702441834 [H-793390]

■ కంపెనీ డైరెక్ట్ సేల్ ఫాం ల్యాండ్ చ॥గ॥ కేవలం 1600 రూ.లు మాత్రమే విత్ ప్లాంటేషన్ తో ఆలేరు రైల్వే స్టేషన్‌కి 3KMS దూరంలో, నో బ్రోకర్స్ ఫోన్: 9000008168 [HA-5412]

■ ఉగాది ఆఫర్!! పది మందిలో ఒకరికి ప్లాట్ ఫ్రీ 150000/-రూ. 121 గం. ప్లాటు 20000కు గెలుచుకోండి స్పాట్ పేమెంట్ పై 50% డిస్కౌంట్ 75000/- మాత్రమే. సంప్ర: 8121992446 [H-793593]

■ అంబర్ పేట - కోహెడ ORR రోడ్డు 1600 గజాల కమర్షియల్ బిట్, బెంగళూరు హైవే, 4 సైడ్స్ రోడ్లు, LRS, ఫుల్ పెయిడ్, పర్మిషన్ కలదు, అవుట్ రేట్, డెవలప్‌మెంట్‌కు కలదు. ఫోన్: 9666537598 [H-787395]

■ బీబీనగర్ నుండి అనంతారం 100Ft. రోడ్, బస్‌స్టాప్, RRR సమీపంలో నివాస, వాణిజ్య ప్రాంతానికి సమీపంలో HMDA & GP అప్రూవ్డ్ LRS Paid ప్లాట్లు కలవు. సంప్ర: 9396677876 [H-793535]

■ Gachibowli Plot For Sale Near SMR Vinay Iconya, LRS Clear 416, 555, 1400 Sq. Yards 90K per Sq. Yards Ph : 9959810444, 9030955444 [H-796750]

■ Kondapur Raghavendra Colony 300 Sq.Yards West Facing Open plot with Permission for Sale, Ph: 7032678792 [H-792750]

PROPERTY FOR SALE

■ Flat 2 Block 4 HIG, 1 Ground Floor, East Facing, Bagh Lingampally, Hyderabad - 500044, Call : 8686903045, 9505422365 [H-793639]

RENT/ LEASE

■ కడ్తాల్ లోని హైదరాబాద్ హైవే మెయిన్ రోడ్‌కి గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ & 2వ అంతస్తుగల 4.500 Sft (G+2, 4.500 Sft) దుకాణములు అద్దెకు ఇవ్వబడును, సెల్: 7013662389 (E&OE) [J-420]

■ AMANGAL టౌన్ నందు అయ్యప్ప కొండ ఎదురుగా Hyd హైవే నందు 30x40 (1200 Sft) రెండు వైపులా హోర్డింగ్ అద్దెకు కలదు. సెల్: 7013662389 [J-421]

TO-LET

■ IDPL Gandhinagar 3000 sft, industrial shutter for Rent suitable for industries / Labs with 25HP power, Lift Facility. ph:9490559091. [HA-29094]

■ Machabollaram, Opp: Water Tank, Newly Constructed 2 BHK Flats 100% Vastu, 24hrs Manjeera Water Rent / Sale, Ph : 9177837855 [HA-92748]

Services

BEAUTY PARLOUR

■ Wanted Beauticians, Helpers, Ladies Beauty Parlour Sai Temple Road, Panjagutta, Hyderabad-82, Ph: 9966922113, 04023392840 [H-793469]

BORE WELLS

■ SP Borewells - We Undertake Dia 6 1/2 2500 Feets & 4 1/2 1000 Feets & ROBOT Under Roof Dia 6 1/2 1500 Feets with New High Power Hydraulic Rigs. 9885279496 [HA-10392]

BUSINESS SERVICE

■ మీ బంగారంపై (92%) బ్యాంకుల్లో గానీ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నదో మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) సంప్ర : 8247630166 [H-793394]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-792847]

BUSINESS OFFER

■ 2వీలర్ ఉన్నవాళ్లు అతి తక్కువ పెట్టుబడితో టైర్ పంక్చర్స్ ని Auto Seal చేయు వ్యాపారం చేస్తూ ప్రతి రోజు అధిక ఆదాయం సంపాదించుకోవచ్చు. ఫోన్ : 9701800920 [HA-10391]

■ పశుగ్రాసం (పచ్చి గడ్డి) లభించును & గడ్డిపాలం నెలవారీ అద్దెకి ఇవ్వబడును. చిరునామా: ఘట్కేసర్, కీసర. సంప్ర: 9989126840 [HA-92737]

■ తక్కువ పెట్టుబడితో నెలకు 20వేల నుండి 50వేల వరకు సంప్రాదించాలనుకుంటున్నారా M/F సేల్స్‌మెన్స్ కావలెను. వివరాలకు సంప్ర: 9177923958, 9440094170 [H-787488]

■ హైదరాబాద్ ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల లో ఉన్న Open Plot, అగ్రికల్చర్ ల్యాండ్స్, బిల్డింగ్‌లపై 50పై INT లోన్ ఇవ్వబడును. ఫోన్:8143276569, 7396116099 [H-792747]

■ A Growing Indian News Channel is an expansion mode is looking for Channel Partners/ Financers with an assured attractive Returns on Investment. Min Invest. Contact News 9TV, Hyd. Ph : 8096852222 [H-793656]

CHITS & DEPOSITS

■ ఓపెన్ ప్లాట్స్ పై ప్రైవేట్ ఫైనాన్స్ కలదు. 1 లక్ష నుండి 1 కోటి వరకు చిట్స్ కలవు & ప్లాట్స్ అమ్మబడును, కొనబడును, బ్యాంకింగ్ ఫైనాన్స్ కలదు. ఫోన్ : 9014395012, 9000235577 [HA-10377]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్స్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-10367]

HOME NEEDS

PEST CONTROL

■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్‌తో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ, హిందుస్థాన్ పెస్ట్ కంట్రోల్. సంప్ర: Ph: 7981533849, 9490179238 [HA-1130]

WATER PROOFING

■ శ్రీసాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: మీ ఇంట్లో వాటర్ లీకేజీ ఉందా! సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్రూమ్స్, సైడ్‌వాల్స్, టెర్రస్, ఎటువంటి లీకేజీ అయినా కెమికల్స్‌తో బాగు చేయబడును. 9948270898 [H-781451]

PERSONAL CARE

CHANGE OF NAME

■ రూప లేఖ. చదరంగపట్నం. సుదర్శన్ W/o. రఘునాథ్ కులశేఖరన్, R/o. H.No.777, Sadar Bazaar Bolarum 500010. అఫిడవిట్ 450 Dt 20-02-2023 ప్రకారం అన్ని భవిష్యత్ ప్రయోజనాల కోసం నా పేరును రూప ముదలియార్‌గా మార్చారు. [WB-60005]

■ I, Chandra Sekhar B.V. S/o. Sri. Bhimavarapu Venkata Subba Rao, Aged about 37Years, R/ at Plot No. 142 & 143, Flat No. 202, CKHMT Arcade Apt. Andhra Kesari Nagar, Near Ravindra Bharathi School, Vanastalipuram. K.V. Rangareddy, Telangana - 500070, hereby declare that my actual and Correct Name is Chandrashekhar B.V. belongs to me only. vide affidavit dated : 16-03-2023, Sworn before Notary, B. Seshagiri, Bengaluru. [H-862938]

LOST

■ (మం) అబ్దుల్లాపూర్‌మెట్, (గ్రా) తొర్రూర్, (జిల్లా) రంగారెడ్డి రెవెన్యూ పరిధిలో సర్వే నెం. 38 గల ప్లాట్ నెం. 161, 403 గజాలు గల డాక్యుమెంట్ నెం. 6765/1999 గల ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది, మేము హయత్ నగర్ నుండి తొర్రూర్ ఆటోలో వస్తూ ఉండగా దారి మధ్యలో పోయినవి. పేరు : బర్దర్ అమ్మద్ భర్త మనసూర్ అమ్మద్, ఇ.నం. 3-6-164, ప్లాట్ నెం. ఎ-101, 102, లక్ష్మినారాయణ అపార్ట్‌మెంట్, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. ఫోన్ నం. 9948100555. [H-793655]

OLD AGE HOME

■ రత్న చంద్రన్ సర్వీసెస్ అన్ని రకముల పేషెంట్స్‌కి వృద్ధులకు, మంచాన పడిన వారికి పని మనుషులను మీ ఇంటికి పంపబడును. సంప్ర: 9769244048, 6301877612 [HA-92738]

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-793536]

TOURS & TRAVELS

■ ఏప్రిల్‌లో 4జ్యోతిర్లింగాలు,మహారాష్ట్ర, కొల్హాపూర్, షిర్డి, 7రో, మే -20 చార్‌ధామ్ 14రో, జూన్-9 శ్రీలంక 8రో॥ జూన్-28 కాశిలో 9 నిద్రలు, జంగం శ్రావణ్ స్వామి, ఫోన్ :9704841370, 9491010560 [HA-10390]

■ "Sri Maanya Holidays" యూరప్, 13రోజుల ప్యాకేజీ, కేవలం 2,71,999/- & సింగపూర్ మలేషియా & థాయిలాండ్, 10రోజులు, 1,45,999/- మాత్రమే, వ+వీసా+ర+భో, *Conditions Apply, 8019599446, 9705555837 [H-792749]

■ 15/5, 5/6 బద్రీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి, 5/7, 7/7 అమర్‌నాథ్, వైష్ణవీ, ప్రతి 10 టికెట్ల బుకింగ్‌పై 2గ్రా గోల్డ్ కాయిన్ ఫ్రీ. ఫోన్ : 8121682275, 9849747093. [H-793529]

■ కాశీయాత్ర, గంగానది పుష్కరాలు 17/14, 15రో॥, 17యా॥ ఏసీస్లీపర్ బస్, టిఫిన్, భోజనం, 26,500, 10/5 చార్‌ధామ్ యాత్రా, 15రో॥ 12యా॥, మా టూర్స్. ఫోన్ 6304230161, 9493852100 [H-796754]

■ S.V.Tours & Travels చార్‌దామ్, వైష్ణోదేవి, అమర్‌నాథ్, తమిళనాడు, 5 రోజులు/ కర్ణాటక, అస్సాం, కాల్: రానాజీ: Ph: 6301578513, 7997819622 [H-793630]

■ 8/4/23న 8 జ్యోతిర్లింగాలు, 5 ద్వారకలు, 35 యా॥, 17రో॥ 1/5/23 రామేశ్వరం శ్రీరంగం, అరుణాచలం, కన్యాకుమారి 22యా॥, 10రో॥, 20/5/23 చార్‌దామ్ యాత్ర 14రో॥ 7/6/23 కాశీలో 9ని॥ 7/6/23 కాశీ, నేపాల్, ముక్తినాథ్ 12 రో॥ సంప్ర: భాస్కరరావు. Ph 9848486847 [H-793537]

■ సాయిటూర్స్ గుజరాత్ సోమనాథ్ ఉజ్జయిని APR5, రామేశ్వరం, కన్యాకుమారి ఏప్రిల్ 23 కర్ణాటక టూర్, Apr16 మహారాష్ట్ర టూర్ 6May Ph: 9848664831 [H-793299]

Wanted

■ మా దగ్గర గల ఒక్కరు వడ్డీ అప్పు పథకములకు జీతం లేదా కమీషన్ పై చేయగోరు వారు పూర్తి వివరాలకు సంప్ర: 9502907465 [H-793738]

■ సెక్యూరిటి గార్డ్స్ కావలెను. ఉప్పల్ భగాయత్ & నారాయణ గూడ ఫ్లైఓవర్ దగ్గర & అత్తాపూర్ పిల్లర్ నెం. 150 దగ్గర, 12 గం. డ్యూటీ. జీతం: 13-14వేలు సంప్ర: 8978907070 [H-797557]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం. జీతం:16k - 18k విజయవాడ.ఫోన్ : 9640528899, 9640648899 [H-793405]

■ కోఠిలోని వైన్ షాప్ కి క్యాషియర్ & హెల్పర్స్ పార్ట్ టైం (6 to 11pm) వర్కర్ రూమ్‌కి సూపర్ వైజర్, స్పాట్ కౌంటర్ సేల్స్‌మెన్, మెడికల్ షాప్ కి కౌంటర్/సేల్స్ మెన్ M/F కావలెను. వసతి, భోజనం కలవు 35సం॥లోపు, ఆసక్తి గలవారు మాత్రమే సంప్ర॥ సుప్రీం ఫార్మా, కోటి. ఫోన్ 7702189110 [H-793736]

■ మినరల్ వాటర్ కోసం సేల్స్‌మెన్, 3&4 వీలర్ గూడ్స్ డ్రైవర్, హెల్పర్ & లేడీస్ హాస్టల్ కోసం వార్డెన్ (లేడీ), హౌస్ కీపింగ్ (M/F) కావలెను. వసతి+భోజనం కల్పించబడును. 40 సం॥ లోపు, జాబ్ ఆసక్తి గలవారు మాత్రమే సంప్ర: సుప్రీం ఫార్మా, కోటి. ఫోన్ 7702189110 [H-781453]

■ S.S.S. అదృష్ట దైవిక వస్తువులు సికింద్రాబాద్ ఆఫీస్ కొరకు రిసెప్షనిస్ట్ కమ్ ఇన్‌చార్జ్ స్త్రీలు కావలెను. Age: 35సం॥లోపు, కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన వారు సంప్ర:6304512519, 9618674459 [H-793395]

■ నాన్ వెజ్/వెజ్ వంట మరియు కిచెన్ బాధ్యత (స్త్రీ) ఉ॥ 11 నుండి సా॥ 6 వరకు నాంపల్లి పాన్ మండి గేటు పక్కన. ఫోన్ : 9030004404 [HA-6075]

■ సనత్‌నగర్‌కు ఆఫీస్ బాయ్స్ & లేడీస్ కావలెను. జీతం:12K-14K & తుక్కుగూడకు డిప్లొమా/బి.టెక్/ EC ఎలక్ట్రానిక్స్ / ITI ఫిట్టర్స్, ఎలక్ట్రానిక్స్ కావలెను, జీతం:12K-20K ఫోన్ : 9573491767, 9866709596 [HA-2663]

■ పేషెంట్స్ కేర్, బేబీకేర్, వృద్ధుల కొరకు ఆయాలు కావలెను. జీతం: Rs. 15,000/-, భోజన సౌకర్యం, వసతి కలదు. ఫోన్: 9769244048/ 6301877612 [HA-92739]

■ శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు మంచి వాక్చాతుర్యము & కంప్యూటర్ Knowledge కలిగిన 40years లోపు (Females) కావలెను. Qly: డిగ్రీ: మంచి జీతం+Inc, తార్నాక 9866044439, 9866044439 [H-796827]

■ Skippi Ice Pops కంపెనీ కొరకు శంషాబాద్‌లో మెషిన్ ఆపరేటరు కావలెను. అనుభవం-5 యేళ్ళు వివరాలకు సంప్రదించండి. Ph: 9154363850 [HA 9367]

■ స్వాతి మెడికల్ ఏజెన్సీ చింతల్, బాలానగర్ లో పనిచేయుటకు మెడికల్ లైన్ నందు అనుభవం / ఫ్రెషర్స్ కావలెను. సేల్స్ బాయ్స్, కంప్యూటర్ బిల్లింగ్, అకౌంటెంట్. జీ: 10వేల పైన. ఫోన్ : 9948354343 [H-793654]

■ ఉప్పల్ పరిసర ప్రాంతాల నుంచి అనుభవం ఉన్న కంప్యూటర్ ఆపరేటర్, హెల్పర్ బాయ్స్, ప్యాకింగ్ గర్ల్స్, టూర్ చేయగల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్ : 9515906315 [H-793737]

■ పురుషులు కావలెను. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ దగ్గర, మోరి, కటింగ్, స్టాల్ బాయ్ క్లీనింగ్ బాయ్. ఫోన్ : 9849176740 [H-796758]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-10366]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792835]

■ డ్రైవర్లకు సువర్ణావకాశం: కే॥ 99000/- పెట్టుబడితో కొత్త మారుతీకారు సొంతంచేసుకొని ఎయిర్‌పోర్ట్ నుండి సిటీకి, దూరప్రాంతాలకు డ్రైవ్‌చేసి నెలకు 40000 సంపాదన. డ్రైవర్స్, సూపర్‌వైజర్స్ కావలెను. హాస్టల్ కలదు. 7670909922/11. [HA-1621]

■ గణేష్ రియల్ ఎస్టేట్స్ సంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది (M/F), టెలీ కాలర్స్, ఏజెంట్స్, టీమ్ లీడర్స్ కావలెను. ఫోన్ : 9912345790 [H-793296]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K ఫోన్: 7569955551, 9848571888. [H-793404]

■ హోటల్‌లో పని॥ టిఫిన్ మాస్టర్స్, మీల్స్ మాస్టర్, రుబ్బింగ్ మాస్టర్స్, కట్టింగ్ మాస్టర్, స్టాల్‌బాయ్స్, వెయిటర్స్, బాయ్స్ & గర్ల్స్, హైదరాబాద్, ఏలూరు, విజయవాడలో కావలెను. Ph: 9704731479 [H-793540]

■ హారిక హోమ్ కేర్ పెద్దవారికి సేవ చేయుటకు హెల్పర్స్, కేర్ టేకర్స్, ఆయాలు, అటెండర్స్ ఏజెంట్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీతం: 20-25వేలు. రూం+మీల్స్ ఫ్రీ. ఫోన్: 8501869108 [HA-29079]

■ క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ HYD ఆటోనగర్ ఆఫీస్‌నందు గుమాస్తాలుగా పని చేయుటకు 10th ఆపై చదివినవారు 30 సం॥ లోపు గల మేల్ అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెం నందు సంప్రదించగలరు. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు Ph: 8790191999 [B-01]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795269]

■ అన్నపూర్ణ హోమ్ కేర్ Govt. Reg. లో పేషెంట్ కేర్, కేర్‌టేకర్స్, వంటపని/ఇంటిపని చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం:16000-30000/- రూమ్+భోజనం సౌకర్యం కలదు. ఫోన్ 9390427694 [H-778978]

■ KPHP కాలనీ గోకుల్ ఫ్లాట్స్ నందు గల JP Lucky Gemsలో పనిచేయుటకు 10 No's Female Telecallers కావలెను. Qul: Inter Pass, Age: 25 లోపు Ph: 8897750540 [G-795426]

■ నర్మద హోండా షోరూం షాద్‌నగర్ లో పని చేయుటకు Sales Executives, Field Sales Executive, Service Manager, Floor Supervisior, Spare Parts Incharge కావలెను. సెల్: 9492926060, 8331958909. [J-419]

■ ఇంటర్‌మీడియట్ కాలేజీలో పనిచేయుచున్న లెక్చరర్లు, స్టాఫ్ సంప్రదించగలరు. 'inter' అని 78426 66755కు WhatsApp చేయగలరు. దయచేసి కాల్ చేయవద్దు. [B-1024]

■ మ్యారేజ్ బ్యూరో నందు పనిచేయుటకు అమ్మాయి కావలెను. చదువుతో నిమిత్తం లేకుండా మంచి వాక్చాతుర్యం గల నమ్మకంతో పనిచేసే అమ్మాయి కావలెను. 8341220970 [K-1232949]

■ CM హోమ్‌కేర్ సర్వీస్: బేబీకేర్, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు, 24/7 మా వద్దనే ఉండి లాంగ్ టైమ్ డైపర్ వర్కర్స్ కావలెను. జీ: 16-20K. 6309807798, 9121099519 [H-797507]

■ 24 గంటలు లేదా 9గంటలు ఇంట్లో ఉంటూ ఇంటిపని, వంటపని లేదా బేబీకేర్ చేయుటకు ఏ బాదరబందీ లేని మహిళలు కావలెను. డైరెక్ట్ జాబ్, ఫోన్: 9059500749 [H-793740]

■ Wanted Girls Modeling Events And Dance Teachers Work at Hyderbad and Bangalore, Contact : 9124340966. [HA-09248]

■ Urgent Need Female Telecallers for Tax Related Services and Personal Loans frshr or exp. can apply @ S R Nagar, Ph: 8008807890 [H-796747]

■ Immediate Req. Marketing Exe (PEB), Production Engineer (Peb) Pay: 25-40K @ Ramoji Film City, Ph : 9491690311, 7386344714 [HA-92747]

■ Part/Full Time Dermatologist- DDVL Manager - MBA Required. VMC Suncity, Bandlaguda Jaagir @ 9849271323 [H-793597]

■ TVS Showroom Wanted Telecaller (F), Sales Exe (M), Direct Marketing Ex (M), Computer Operator (M/F) @ Somajiguda. Ph:8019815474, 9849081130 [H-797608]

■ We Nead Female Project Directors Real Eastate Company @ Uppal Nagole, Salary + Incentives, Age : 24-40 Yrs. Contact : Radhika 7901119003 [H-796880]

■ Wanted Female Tele Callers, Vice Principals, Marketing Team Leaders, Female Hostel Wardens. Salary: 9000/- to 16000/- Any Degree. Age: 23 to 45, Job Location: Dilsukhnagar. Hyderabad. Contact: 9248733362, 9246747481 [G-4111]

■ Req: Office Assistant - cum Care taker office & home. Lang: English, Hindi & Telugu. Who are indp no bother from family. P/F time. 8790688602, 8897916549 [H-793596]

■ Wanted Telecallers and Sales Manager for Reputed Construction Company Salary + Incentives Cont.: 6300407796, 9885468071, Kaveri Hills, Madhapur, Hyd. [H-792997]

■ Waves Water Purifier Co. Req: Service Technicians-12 & Female Telecallers-6, Qly. & Age Nobar, Wack-in-Waves Beside Parvathi Nursing, Vikrampuri. Ph: 8309243590, 9989123012. [H-792995]

■ Wanted Female Telecallers for Leading Financial Services Good Salary+Incentives office@ameerpet Call: 9000778787 [H-793638]

■ Walk in interview: 26th, 27th & 28 th March 2023, Timings: 9 am to 4 pm. Nalanda Educational Institutions, Vengalraonagar, Hyd., require qualified, trained and experienced teachers with fluency in English for High School and Primary School for all subjects, Computer Operator & P.E.T. Contact No: 040-23813997/23813826. [H-796760]

■ Wanted HR/ Billing / Marketing Exe., IT Manager, Drivers, DMO, Nurses, CATH LAB Technician, Cardiologist, Medivision Hospital. Ph : 9010533938. [H-786844]

■ Wanted Staff Nursing Sister, Pharmacist, Lab Technician & Receptionist @ Sri Santosh Hospital Dr. A.S. Rao Nagar, ECIL. Ph: 9030339626. [H-793730]

FACULTY TEACHERS

■ Required Experienced Faculty for EAMCET / NEET (Chemistry, Botany, Zoology) Short Term. SK's Academy, Vanasthalipuram. 8185910482, 8185910485 [H-792999]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.